వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 5, డిసెంబర్ 2023 | 8 పేజీలు




# ఎన్నికల సామాగ్రికి భద్రత ఏర్పాట్లు



8లో...

- వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య
- ఎన్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు భద్రత నడుమ ఎన్నికల సామాగ్రి

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

ఎన్నికల సామాగ్రి పటిష్ట భద్రత కల్పించి నట్టు వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. సోమ వారం వరంగల్ జిల్లా పరిధిలో గల వరంగల్ (తూర్పు), నర్సంపేట, వర్ధన్న పేట నియోజక వర్గాలకు చెందిన



# కార్యకర్తలు... అధైర్యపడొద్దు

8లో..

## మానుకోట ఎంపి మాలోతు కవిత

*మరిపెడ,డిసెంబర్4,ప్రభాతవార్త*

బిఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం తరుపున బరిలో నిలిచిన రెడ్యానాయక్ ఓటమి పాలైయ్యాడని ఎవరు అధైర్యపడొద్దని మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోతు కవిత పార్టీ శ్రేణులకు భరోసానిచ్చారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అతిథిగృహంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహా జమేనని ప్రజల తీర్పును మేము శిరసావహిస్తామన్నారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన జాటోతు రామచంద్రునాయక్‌కు డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధిలో పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మున్సిపల్

# ఎట్టకేలకు మ్రోగిన .... సింగరేణి ఎన్నికల సైరన్

- ఆరు సంవత్సరాల తరువాత జరుగుతున్న ఏడవ ఎన్నిక
- ఓటర్ల సంఖ్య 39,748, ఈ నెల 27న ఎన్నికలు
- ప్రచారానికి సై అంటున్న కార్మిక సంఘాల నేతలు



**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:** సింగరేణి కాలరీస్ సంస్థలో ఆరు సంవత్సరాల తరువాత కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరపాలని యాజమాన్యం, కార్మిక సంఘాలు, కేంద్ర కార్మిక శాఖ అధికారులు ఏకాభిప్రాయానికి వచ్చారు. 2017 అక్టోబర్ నెలలో జరిగిన ఎన్నికలలో స్పష్టమైన కాలపరిమితి లేని కారణంగా ఏడవ సారి జరగాల్సిన ఎన్నికలకు అనేక అవంతరాలు జరిగాయి. గెలిచిన కార్మిక సంఘం రెండు సంవత్సరాల కాలపరిమితి అనిఅ టు యాజమాన్యం, కేంద్ర కార్మిక శాఖ అధికార వర్గాలు వాధిస్తున్నారు. అప్పటి వరకు ఉన్న మాదిరిగా నాలుగు సంవత్సరాలపాటు కొనసాగాలని, ఎన్నికలలో గెలుపొందిన టిబిజికెఎస్ నాయకులు పట్టుబట్టారు. ఆ తరువాత కరోనా లాంటి మహమ్మారి వ్యాధులు రావడం వలన కాలపరిమితి కూడా పెరిగింది. ఆ తరువాత కొన్ని జాతీయ కార్మిక సంఘాలు రాష్ట్రంలో హైకోర్టును ఆశ్రయించారు. తదనంతరం కోర్టు సూచనల మేరకు షెడ్యూల్ ప్రకటించారు. ఆ తరువాత రాష్ట్ర శాసన సభ ఎన్నికల కోసం సింగరేణి ఎఇన్నకలను షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించారు. ఈ



వివరాలు 2లో..

# కొండా సురేఖకు దక్కనున్న... మంత్రి పదవి?

- తూర్పు కాంగ్రెస్‌లో పండుగ వాతావరణం



2లో..

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మహిళల ప్రాధాన్యం పెరిగిందని, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాల ఆధారంగా చెప్పవచ్చు. రాష్ట్రష అసెంబ్లీలో మహిళల ప్రాతినిధ్యం గతంలో కంటే మెరుగైంది. గత ఎన్నికల్లో ఆరుగురు మహిళలే విజయం సాధించగా.. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో 10 మంది గెలుపొందారు. వీరిలో నలుగురు మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికవ్వగా మరో ఆరుగురికి ఇదివరకు ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం ఉంది. మొత్తంగా కాంగ్రెస్ నుంచి ఆరుగురు, బిఆర్ఎస్ నుంచి నలుగురు అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. ఈ ఎన్నికల హోరా హోరీ పోరులో విజయం సాధించిన మహిళా సారధుల్లో ముగ్గురికి మంత్రులుగా చేసిన అనుభవం ఉంది. ములుగు నుంచి సీతక్క మరోసారి విజయం సాధించగా, గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన కొండా సురేఖ వరంగల్ ఈస్ట్‌నుంచి విజయం సాధించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో మంత్రిగా పని చేసి నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిలో ముందుంచి వరంగల్ జిల్లాలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖకు కాంగ్రెస్ అధిష్టానంలో కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలలో ఆమెకు ఉన్న ఆదరణ దృష్ట్యా మళ్లీ ఆమెకు మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గంలో

# ఆర్నెళ్లో.. ఏడాదో.. మళ్లీ కేసీఆరే సీఎం..!!

2లో..

## ' ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు '



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ*

కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారికంగా బాధ్యతలు తీసుకోక ముందే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందిన కడియం శ్రీహరి ఆదివారం జరిగిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.

# గుండెపోటుతో జనగామ జడ్పీచైర్మన్ సంపత్ రెడ్డి మృతి

2లో..



*జనగామ, డిసెంబరు 4 ప్రభాతవార్త :*

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తేలిన కొన్ని గంటల్లోనే జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. జనగామ జిల్లాపరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి (48) గుండె పోటుతో సోమవారం సాయంత్రం మరణించారు. తీవ్ర అస్వస్థతకు గురైన సంపత్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన హన్మకొండ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో ఆయన అభిమానులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. సంపత్‌రెడ్డి 1975లో చిల్పూర్ మండలం రాజవరంలో జయపాల్‌రెడ్డి-సుకన్య దంపతులకు జన్మించారు. ప్రస్తుతం పాగాల సంపత్‌రెడ్డి జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. ఇప్పటికే

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం బాటలు వేస్తుంది

**-మేడారం వెళ్ళే అర్చిగేటు వద్ద కాంగ్రెస్ నాయకుల పూజలు**

**-అందరి సహకారంతో సీతక్కకు మెజార్టీతో గెలుపు**

**-పేదల కోసం పెద్ద పీట వేయనున్న సీతక్క**

**-అన్ని గ్రామాల్లో అంబురాన్ని అంటిన సంబురాలు**

**-మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్, సర్పంచ్ ఇర్పా సునీల్**

మేడారం, ప్రభాతవార్త : ఏజెన్సీలోని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం బాటలు వేస్తుంది. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటుంది. ఎంతోకాలంగా ఎదురుచూసిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ ఆధ్వర్యంలో పైతాడ్వాయికి చెందిన యువకులు, మహిళలు తరలివచ్చారు. తాడ్వాయిలోని మేడారం వెళ్ళే వనదేవతల అర్చిగేటు వద్ద పూజలు నిర్వహించారు. ములుగు జిల్లాలో మెజార్టీతో సీతక్క గెలువడం అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించారని అన్నారు. పేద



ప్రజలకు అభివృద్ధిలో పెద్ద పీట వేస్తుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రగతి బాటలు వేస్తుంది. ములుగు జిల్లాకు అధిక నిధుల మంజూరు కోసం పాటు పడుతుంది. జిల్లాలోని అన్ని గ్రామాలలో నెలకొన్న త్రాగునీరు, రోడ్ల నిర్మాణం వంటివి ప్రధానంగా జరుగు తాయి. ఈ కార్యక్రమంలో తాడ్వాయికి చెందిన మహిళలు, యువ కులు, పాల్గొన్నారు.

**-ఎస్సీ కాలనీ ప్రజలు శివాలయంలో పూజలు**

కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని సీతక్కకు అధిక మెజార్టీతో గెలిచిందని ఎస్సీ



కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గల దేవతల గుడి వద్ద కొబ్బరికాయ కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ వావిలాల రాంబాబు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ మహిళలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ .. పేదల కోసం సీతక్క అహర్నిశలు పాటుపడే గొప్ప నాయకురాలు అని కొనియాడారు. ఏజెన్సీలోని గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలను పరిష్కరించేందన్నారు. సీతక్క గెలుపు కోస అన్ని గ్రామాల ప్రజలు పాటు పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ములుగు జిల్లాలోని అన్ని గ్రామాల అభివృద్ధికి చేయూత నిస్తుంది. దళితుల కోసం తన వంతు కృషి చేస్తానని సీతక్క తెలపడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే నా జీవితం

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

పాలకుర్తి, డిసెంబరు 4 ప్రభాతవార్త : పాలకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నడూలేని విధంగా చరిత్రను తిరగరాసిన అనుమాండ్ల యశస్వినిరెడ్డి తొర్రూరు మండలం చర్లపాల గ్రామానికి చెందింది. యశస్వినిరెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై నలభైఏడువేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దయాకర్‌రావు ఒక ఆడపిల్ల అనికూడా చూడకుండా ఇబ్బందులకు గురిచేస్తూ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాడని టీపీసీసీ సభ్యురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి విమర్శించారు. దయాకర్‌రావు పెట్టిన ఇబ్బందులను గుర్తు చేసుకుని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి భావోద్వేగానికి గురై కంటనీరుపెట్టారు. పాలకుర్తి ప్రజలు తమ కుటుంబంపై చూపించిన ప్రేమ, అభిమానం, అనురాగం అత్తాకోడలును ఇంత దూరం తీసుకవచ్చిందన్నారు. తనమీద రోజుకో కేసు, రోజుకో ఎత్తు గడవేసి దయాకర్‌రావు ఇబ్బం దులకు గురి చేశాడని, రోజుకో గండం తీసుకొచ్చినా కూడా పాలకుర్తి ప్రజలకోసం భరించామన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మేము తగ్గకుండా నా బిడ్డలాంటి యశస్వినిరెడ్డి భారీ మెజార్టీతో గెలిచి అసెంబ్లీకి పంపించా రన్నారు. పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ప్రజలు నమ్మి తనను గెలిపించా రని, చిన్నతనంలో తన వివాహం జరిగినా వెన్నుతట్టి నన్ను ప్రోత్సహిస్తూ అష్టలక్ష్మి వలె తన అత్త ఝాన్సీ రెడ్డి నిలిచిందన్నారు. అమెరికా నుంచి దోచుకోవడానికి, దాచుకోవడానికి రాలేదని ప్రజాసేవ కోసం వచ్చారని గుర్తు చేశారన్నారు. దయాకర్ రావు దళితబంధు, బీసీ బంధు, రుణమాఫీ, డబుల్ బెడ్‌రూం ఇండ్లతో దగా చేశారన్నారు. పాలకుర్తిలో మార్పు కావాలని, ఎమ్మెల్యేగా గెలిస్తే వచ్చే జీతాన్నికూడా అభివృద్ధికోసం ఇస్తానని తెలిపారు. గుర్తురులో 70ఎకరాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి పాలకుర్తి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని, అదేవిధంగా అనాథ, వృద్ధ ఆశ్రమం అత్త ఝాన్సీ రెడ్డి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పాలకుర్తి మండలకేంద్రంలోని ఆస్పత్రిని వందపడకలు, జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్



కాలేజీలు తీసుకవస్తానన్నారు. అదేవిధంగా అసం తృప్తిగా ఉన్న చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్లను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. బొమ్మెర, పోతన, సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి, పాలకుర్తి బస్టాండ్ పునరుద్ధీ కరణను వందరోజులలో చేసి చూపిస్తామని తెలిపారు. నియోజ కవర్గ ప్రజలకు నన్ను ఆదరించి అభిమానంతో తనపై నమ్మకంతో ఓటువేసి గెలిపించినందుకు, తనను నూతనంగా అసెంబ్లీకి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా అభినందనలు తెలియచేశారు.

# గుండెపోటుతో జనగామ జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి మృతి

మొదటి పేజి తరువాయి :

సాయంత్రం మరణించారు. తీవ్ర అస్వస్థతకు గురైన సంపత్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో ఆయన అభిమానులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. సంపత్‌రెడ్డి 1975లో చిల్పూర్ మండలం రాజవరంలో జయపాల్‌రెడ్డి-సుకన్య దంపతులకు జన్మించారు. ప్రస్తుతం పాగాల సంపత్‌రెడ్డి జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. ఇప్పటికే పార్టీ ఓటమి భారంతో ఉన్న పార్టీ శ్రేణులకు సంపత్‌రెడ్డి మరణవార్త వారిని షాక్‌కు గురిచేసింది. నేడు ఆయన స్వగ్రామం చిల్పూర్ మండలం రాజవరంకు కేసీఆర్ రానున్నారు. ప్రాథమిక విద్యను రాజవరంలో పూర్తిచేసి 8,9వ తరగతులను హన్మకొండలో చదివాడు. 10వ



తరగతి, ఇంటర్ స్టేషన్‌ఘన్‌పూర్‌లో చదివి బీకాం హైదరాబాద్‌లో చదివి హన్మకొండలో ఐటీఐ చేశాడు. కాంట్రాక్టర్‌గా మారి కొంతమందికి ఉపాధి కల్పించాలనే భావనతో ప్రత్యేకంగా ఐటీఐ కోర్సు తీసుకున్నారు. కాంట్రాక్టర్‌గా జీవితాన్ని ప్రారంభించిన సంపత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొని ఇప్పటి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఉద్యమ సమయంలో పలుసార్లు జైలుకు కూడా వెళ్లాడు. ఐతే ఇదే మండలం నుంచి 2019లో జడ్పీటీసీగా పోటీచేసి గెలిచి జనగామ జడ్పీచైర్మన్‌గా పీఠం ఎక్కారు. అనంతరం హన్మకొండకు ఇల్లు కట్టుకుని కుటుంబ సభ్యులతో ఉంటున్నారు. అదే క్రమంలో 2022లో పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డిని నియమించింది. ఈయన ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన జనగామకు రావడంలో సంపత్‌రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు ఆయన మరణం జిల్లా ప్రజలందరిని కలచి వేసింది. భార్య సుజాత, కుమార్తె సంజనారెడ్డి ఉన్నారు. కాగా, 2012లో సంపత్‌రెడ్డి కుమారుడు సాయి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఇప్పుడు సంపత్‌రెడ్డి మరణం జిల్లాప్రజలను తీవ్రంగా కలచివేసింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:



మండలంలో గల రోయ్యూర్ గ్రామానికి చెందిన జాడి లక్ష్మణ స్వామి (బీఆర్ఎస్ కార్యకర్త) ఆదివారం రాత్రి సుమారు 10 గంటల 30 నిమిషములకు యాక్సిడెంట్ అయ్యి మరణించాడు. ఆ విషయాన్ని తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు వారి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారికి దాన సంస్కా రాలకు రూ.50వేలు ఆర్థిక సహా యంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, ఎండి.ఖాజాపాషా, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, గండేపెల్లి నరసయ్య, మెరుగు వెంకటేశ్వర్లు, ముస్తఫా, శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్నెళ్లో.. ఏడాదో.. మళ్లీ కేసీఆరే సీఎం..!!

మొదటి పేజి తరువాయి :



ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారం లోకి రాలేదని ఎవరూ భయ పడాల్సిన అవసరం లేదని, ఆరునెలలా.. సంవత్స రమో చెప్పలేం.. కానీ మళ్లీ మన ప్రభుత్వమే రాబోతున్నదని, మన సీఎం కేసీఆరే.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పోటీకి పోటాపోటి మెజార్టీ వచ్చింది.. దాన్ని వారు కాపాడుకుంటారో లేదో వేచి చూద్దాం అని, ప్రజలు మార్పు కోరుకున్నారని, ప్రజా తీర్పును గౌరవిస్తామన్నారు. కాగా, త్వరలోనే కేసీఆర్ సీఎం కాబోతున్నారంటూ కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారాయి.

# కొండా సురేఖకు దక్కనున్న మంత్రి పదవి ?

మొదటి పేజి తరువాయి :



సందర్భంగా తూర్పు నియోజకవర్గంలో కొండా సురేఖకు మంత్రి పదవి దక్కాలని నియోజకవర్గ ప్రజలు జిల్లా నేతలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కొండా అభిమానులు కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు.

# ఎట్టకేళకు మ్రోగిన సింగరేణి ఎన్నికల సైరన్ !

మొదటి పేజి తరువాయి :

కాలపరిమితి లేని కారణంగా ఏడవ సారి జరగాల్సిన ఎన్నికలకు అనేక అవంతరాలు జరిగాయి. గెలిచిన కార్మిక సంఘం రెండు సంవత్సరాల కాలపరిమితి అనిఅ టు యాజమాన్యం, కేంద్ర కార్మిక శాఖ అధికార వర్గాలు వాధిస్తున్నారు. అప్పటి వరకు ఉన్న మాదిరిగా నాలుగు సంవత్సరాలపాటు కొనసాగాలని, ఎన్నికలలో గెలుపొందిన టిబిజికెఎస్ నాయకులు పట్టుబట్టారు. ఆ తరువాత కరోనా లాంటి మహమ్మారి వ్యాధులు రావడం వలన కాలపరిమితి కూడా పెరిగింది. ఆ తరువాత కొన్ని జాతీయ కార్మిక సంఘాలు రాష్ట్రంలో హైకోర్టును ఆశ్రయించారు. తదనంతరం కోర్టు సూచనల మేరకు షెడ్యూల్ ప్రకటించారు. ఆ తరువాత రాష్ట్ర శాసన సభ ఎన్నికల కోసం సింగరేణి ఎఇన్నకలను షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని ఆర్ఎల్‌సి కార్యాలయంలో ఇది వరకు నామినేషన్లలో పాల్గొన్న సంఘాల ప్రతినిధులను ఆహ్వానించారు. సింగరేణిలో అయిదు జాతీయ కార్మిక సంఘాలతోపాటు టిబిజికెఎస్, విప్లవ కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు. కార్మిక శాఖ అధికారులు పాల్గొని ఓటర్ల జాబితాను కార్మిక సంఘాల ప్రతినిధులకు ఇచ్చారు. డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని అందరూ నిర్ణయం తీసుకున్నారు. ఇక సింగరేణి బొగ్గు గనులపై ఎన్నికల ప్రచారం ప్రారంభం

# గుండెపోటుతో జనగామ జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి మృతి

**జనగామ, డిసెంబరు 4 ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తేలిన కొన్ని గంటల్లోనే జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. జనగామ జిల్లాపరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి (48) గుండెపోటుతో సోమవారం సాయంత్రం మరణించారు. తీవ్ర అస్వస్థతకు గురైన సంపత్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో ఆయన అభిమానులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. సంపత్‌రెడ్డి 1975లో చిల్పూర్ మండలం రాజవరంలో జయపాల్‌రెడ్డి-సుకన్య దంపతులకు జన్మించారు. ప్రస్తుతం పాగాల సంపత్‌రెడ్డి జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. ఇప్పటికే పార్టీ ఓటమి భారంతో ఉన్న పార్టీ శ్రేణులకు సంపత్‌రెడ్డి మరణవార్త వారిని షాక్‌కు గురిచేసింది. నేడు ఆయన స్వగ్రామం చిల్పూర్ మండలం రాజవరంకు కేసీఆర్ రానున్నారు. ప్రాథమిక విద్యను రాజవరంలో పూర్తిచేసి 8,9వ తరగతులను హన్మకొండలో చదివాడు. 10వ తరగతి, ఇంటర్ స్టేషన్‌ఘన్‌పూర్‌లో చదివి బీకాం హైదరాబాద్‌లో చదివి హన్మకొండలో ఐటీఐ చేశాడు. కాంట్రాక్టర్‌గా మారి కొంతమందికి ఉపాధి కల్పించాలనే భావనతో ప్రత్యేకంగా ఐటీఐ కోర్సు తీసుకున్నారు. కాంట్రాక్టర్‌గా జీవితాన్ని ప్రారంభించిన సంపత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొని ఇప్పటి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఉద్యమ సమయంలో పలుసార్లు జైలుకు కూడా వెళ్లాడు. ఐతే ఇదే మండలం నుంచి 2019లో జడ్పీటీసీగా పోటీచేసి గెలిచి జనగామ



జడ్పీచైర్మన్‌గా పీఠం ఎక్కారు. అనంతరం హన్మకొండకు ఇల్లు కట్టుకుని కుటుంబ సభ్యులతో ఉంటున్నారు. అదే క్రమంలో 2022లో పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డిని నియమించింది. ఈయన ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన జనగామకు రావడంలో సంపత్‌రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు ఆయన మరణం జిల్లా ప్రజలందరిని కలచివేసింది. భార్య సుజాత, కుమార్తె సంజనా రెడ్డి ఉన్నారు. కాగా, 2012లో సంపత్‌రెడ్డి కుమారుడు సాయి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఇప్పుడు సంపత్‌రెడ్డి మరణం జిల్లాప్రజలను తీవ్రంగా కలచివేసింది.

# అనుమానస్పద స్థితిలో మహిళా మృతి

**-భర్తే కారణమంటున్న కుటుంబ సభ్యులు**

**నల్లబెల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

అనుమానస్పద స్థితిలో ఓ మహిళా ఉరివేసు కొని మృతిచెందిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పురం మౌనిక(30) పురం సారంగపాణికి ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఈ క్రమంలో సారంగపాణి మధ్యానికి బానిసై తరుచు తన భార్యతో గొడవ పడుతూ కొట్టి చిత్రహింసలు పెట్టేవాడు. దీనిపై



పలుమార్లు పెద్ద మనుషుల పంచాయతి నిర్వహించి చెప్పినప్పటికి సారంగపాణిలో ఎలాంటి మార్పు రాలేదు. ఈ నేపథ్యంలో సోమవారం కూలి పనికి వెళ్లేందుకు ప్రయత్నించిన మౌనికతో సారంగపాణి గొడవకు దిగాడు. దీంతో మనస్థాపం చెందిన మౌనిక ఇంట్లో అను మానస్పద స్థితిలో ఉరివేసుకొని మృతిచెందినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. మౌనిక శరీరంపై గాయాలు కనిపించడంతో మృతురాలి బంధువులు మౌనికను కొట్టి ఉరివేశాడని పేర్కొన్నారు. మృతురాలికి ఒక కొడుకు కూతురు ఉన్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ పేర్కొన్నారు.

## కడియంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండలనాయకులు



**రఘునాథపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త :** గతనెల 30న జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో గెలుపొందిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సోమవారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కడియం శ్రీహరిని కలిసినవారిలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, జడ్పీటీసీ బొల్లం మణికంఠ, అశ్వరావుపల్లి సర్పంచ్ తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, ఏదునూరి గట్టేశం, భూక్య హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## యశస్విని గెలుపుకు గాను మోకాళ్లతో మెట్లు ఎక్కి ప్రత్యేకపూజలుచేసిన బీరప్ప



**పాలకుర్తి, డిసెంబరు 4 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా యశస్వినిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన శుభసందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలోని 365మెట్లను బీరప్ప సతీసమేతంగా మోకాళ్లతో నడిచి ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కామరపు సునీల్, మామిడ్ల శివప్రసాద్ యువజన నాయకులు పాల్గొన్నారు.

# ఫలితాలు చాలా నిరాశ పరిచాయి



**ప్రజల తీర్పు స్వాగతిస్తున్నా**

**కార్యకర్తలు అధైర్యపడవద్దు**

**భూపాలపల్లి, డిసెంబర్04, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజక వర్గ ప్రజల తీర్పును స్వాగతిస్తామని, ఫలితాలు నిరాశ పరిచినా కార్యకర్తలు, నాయకులు అధైర్య పడవద్దని బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. పట్టణంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నా గెలుపు కోసం ఎంతో కృషి చేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఓటు వేసిన ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటివల జరిగిన ఎన్నికలు నిరాశ పరచినప్పటికి, ప్రజల తీర్పు స్వాగతీస్తున్నామని అన్నారు. గడచినా 5 ఏళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించటంలో ఉన్నప్పటికి ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పరమైన కార్యక్రమాలతో పాటు జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా చాలా సేవలను అందించటం జరిగిందని, భూపాలపల్లి నియోజక వర్గం గణనీయమైన అభివృద్ధికి కృషి చేసినప్పటికి ప్రజల తీర్పును స్వాగతీస్తున్నామని అన్నారు. ఓటమి విషయంలో జరిగన పరిస్థితులపై అధిష్టానంకు వివరించటం జరుగుతుందని, కార్యకర్తలు ఏవరూ అధైర్యపడవద్దని కోరారు. ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ 100 రోజులలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నియోజక వర్గంలో ప్రతిపక్ష హోదాను నిర్వహిస్తామని వారు ప్రకటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, జడ్పీటీసీ సాగర్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## మొక్కులు తీర్చుకున్న యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్



**నెక్కొండ, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో పాటు నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా అన్నారం యాకుబ్‌షావలి దర్గాలో మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ప్రజా సమస్య పద్ధతిలో పరిపాలన అందిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమై మెజారిటీ ఇచ్చిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, ప్రశాంత్ విజేందర్ తదితరులు మొక్కులు తీర్చుకున్నారు.

## కాంగ్రెస్ విజయం పట్ల హర్షం



**పరకాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల పరకాల న్యాయవాదులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసన సభ్యుల ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. కాంగ్రెస్‌కు చెందిన అత్యధిక శాతం మంది అభ్యర్థులు విజయం సాధించడంతో పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేర్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పరమేశ్వర్, స్వామి, నెహ్రూనాయక్, శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

## సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన గ్రామస్తులు



**పాలకుర్తి, డిసెంబరు 4 ప్రభాతవార్త :** పాలకుర్తి మండల కేంద్రంలో విప్లవాల గడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్వినిరెడ్డి మంత్రి దయాకర్ రావుపై అఖండ విజయం సాధించడంతో పార్టీశ్రేణులు, అభిమానులు, మహిళలు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈరవెన్ను గ్రామానికిచెందిన వందమంది మహిళలు గుట్టపైకి వెళ్లే మెట్లను పసుపు, కుంకుమలతో అలంకరించి మెట్టు మెట్టుకు టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ప్రాంతం నుంచి మహిళ ఎమ్మెల్యేగా గెలువడంతో మహిళా సాధికారత సాధించినట్లు అయ్యిందన్నారు. నలభై ఏళ్ల రాజకీయ నేపథ్యం ఉన్న దయాకర్‌రావును ఓడించిన ఇరవై ఆరేళ్ల వయసున్న యశస్వినిరెడ్డి పోటీచేసి మొదటిసారి విజయం సాధించి చరిత్ర సృష్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమన్న, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి బుచ్చమ్మ, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న ములుగులో టిఎస్‌టిఎఫ్ కార్యవర్గ సమావేశం

**ములుగు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు ఈ నెల 6న ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణలో మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని జిల్లా అధ్యక్షులు జన్ను అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు సకాలంలో విధిగా హాజరు కావాలని వారు కోరారు.

# మార్పును స్వాగతిస్తున్నాం..



**ఇకనైనా వర్శిటీల ప్రక్షాళన కానుందా..?**

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పట్టించుకోకుండా పది సంవత్సరలు పూర్తిగా ఉన్నత విద్యను నాశనం చేసి పేద, బడుగు బలహీన విద్యార్థులకు ఉన్నత విద్యను దూరంచేసి కొనసాగించిన పాలనకు విసుగెత్తిన మేధావులు వెల్లడించిన ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కేయూ అకుట్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ. టి. శ్రీనివాస్, డా.మామిడాల ఇస్తారి, జాయింట్ సెక్రటరీ కె.కిషోర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవైపు యూనివర్శిటీలలో ప్రొఫెసర్ల పదవీ విరమణ పొందుతుంటే యూనివర్శిటీలోని కొన్ని విభాగాలు ఖాళీ అయినా మరొక వైపు యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను భర్తీచేయకపోవడం దారుణం అన్నారు. అన్ని యూనివర్శిటీలలో నియమించిన వైస్‌ఛాన్సలర్‌ల అక్రమ నియామకాల పైన హైకోర్టులో కేసులు నడుస్తుంటే రెండేళ్లయినా ఇప్పటివరకు కేసుల విచారణ పూర్తికాకపోవడంతో వర్శిటీల్లో అనేక రకాల అక్రమ నియామకాలకు అధికారులు పాల్పడుతున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో ఇటువంటి రాజకీయ నాయకుల పనితీరుకు అసహనంగా మేధావులు మార్పును కోరుకోవడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు.

## కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధకురాలు సంగాల సుమలతకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :



కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధకురాలు సంగాల సుమలతకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ సంగాల సుమలత "పెర్ఫార్మన్స్ అప్రైసల్ ఇన్ కోల్ ఇండస్ట్రీ – ఎ స్టడీ " అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.సాయిలు పర్యవేక్షణలో పూర్తిచేశారు. హన్మకొండకు చెందిన డాక్టర్ సంగాల సుమలతను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ డైరెక్టర్

జఫర్‌గడ్, డిసెంబరు 4 ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపురం గ్రామం కాలనీలో పులి సురేందర్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మరణించగా స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.2వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో పులియాకనాదం, పులి రాజయ్య, పులి మహేందర్, సమ్మయ్య, రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ప్రజాభవన్ పేరును స్వాగతిస్తున్న కేయూ అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రగతి భవన్‌పేరును మారుస్తూ డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ప్రజాభవన్ అనే పేరు సూచించిన రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం అని కేయూ అధ్యాపకులు ఆచార్య నరసింహారెడ్డి ఆచార్య సమ్మయ్య, ఆచార్య రాజ్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వాగతం తెలుపుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఉత్పత్తి కులాల విద్యార్థుల బలిదానాలపై నిర్మించబడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచ దేశాలు గర్వించదగ్గ స్థాయికి తీసుకెళ్లాలని వారు కోరారు. విద్య, వైద్యం ఉపాధి అందించడంతోపాటు నూతన పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకుర్తి అభివృద్ధి చేసిన ఘనత దయాకర్ రావుకే దక్కుతుంది

**-ప్రజా తీర్పును గౌరవిస్తాం**
**-నియోజకవర్గ ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుంది**
**-జెడ్పీటీసీ మంగళ పల్లి శ్రీనివాస్**

తొర్రూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త, పాలకుర్తి

నియోజకవ్గంలో 450 కోట్లతో అనేక అభివృద్ధి పనులను చేసిన ఘనత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకే దక్కుతుందని తొర్రూరు జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ద్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించింది ప్రజా తీర్పును గౌరవిస్తున్నం, రాజకీయాలలో గెలుపోటములు సహజం, అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దు, అధైర్యపడొద్దు పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాము, పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారి కష్ట సుఖాలలో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారామలు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, నాయకులు లింగాల వెంకట్, నారాయణ గౌడ్, కర్నే నాగరాజు, బిందు శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు



చిల్పూర్, డిసెంబరు 4 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం రాజవరం గ్రామవాసి, జనగామ జిల్లా జడ్పీచైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. ఈవిషయం తెలిసిన వెంటనే నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి లు సంపత్‌రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, జనగాం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం



తొర్రూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త

పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు ఓటమితో అరాచక పాలన, నిరంకుశ, నియంతృత్వ పాలన అంతం అయిందని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, లేగా రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి ఎరుగని ధీరుడని గొప్పలు చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పాలకుర్తి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి చిత్తుగా ఓడించారని, ప్రజలను మాయమాటలతో మభ్య పెట్టాలని చూసినా, డబ్బు, మద్యం ఎరజూపినా కూడా పాలకుర్తి ప్రజలు చాలా చైతన్యవంతులని ఎర్రబెల్లికి సరైన గుణపాఠం చెప్పి పాలకుర్తి నుండి తరిమి కొట్టారని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందకుండా చేసి తన అనుయాయులకు, సొంత పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూర్చిన దయాకర్‌రావుకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని తెలిపారు. రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబ పాలన అంతం అయిందని, తెలంగాణ ప్రజలకు కేసిఆర్ నియంతృత్వ పాలన నుంచి విముక్తి లభించింది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి ఓట్లు దండుకున్నదని, డబ్బు, మద్యం విపరీతంగా పంపిణీ చేసే ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసింది అని తెలిపారు. బీజేపి పార్టీ ప్రజల పక్షాన నిలబడి, బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా ప్రజల కోసం పనిచేస్తాం అని తెలిపారు. దేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ నాలుగు రాష్ట్రల్లో విజయదుందుబి మోగించింది అని, ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుంది అని ప్రజలు నమ్ముతున్నారు అని, మోడీ గారి నాయకత్వమే ఈ దేశానికి శిరోధార్యం అని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా నాయకులు 15 వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా ఉపాధ్యాక్షులు రంగు రాములు, దుబ్బ రాజశేఖర్, జిల్లా కార్యదర్శులు సాయిని ఝాన్సీ, సోమన్న, తొర్రూరు రూరల్ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్, చింతా సృజన్, కమ్మగాని శ్రీకాంత్, రాజేష్, ఉపేంధర్, యాకయ్య, పులేందర్, విజయ్ కుమార్, నవీన్, సంతోష్, శివ, రాజేందర్, రవి, సందీప్, శివసాయి, నరసింహ చారి పాల్గొన్నారు.

## స్కాలర్‌షిఫ్ ప్రవేశపరీక్షకు ఉచిత స్టడిమెటీరియల్

నెల్లికుదురు, డిసెంబర్ 4, ప్రభాతవార్త

ఎన్ఎమ్ఎమ్ఎస్ సెంట్రల్ స్కాలర్‌షిఫ్ ప్రవేశపరీక్షకు ధరఖాస్తు చేసుకున్న 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎఫ్ఎచ్‌సి ఆధ్వర్యంలో మండలంలోని ఆలేరు ప్రభుత్వ పాఠశాలలో ఉచిత స్టడిమెటీరియల్ అందచేసినట్లు ప్రముఖ సామాజికవేత్త, సైకాలజిస్టు డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎన్ఎఫ్ఎచ్‌సి పౌండేషన్ తరుపున స్కూల్ విద్యార్థులకు అన్లైన్ తరగతులు, ఐఐటి, ఎన్ఐటి చదివిన విద్యార్థులతో ఉచితంగా అన్లైన్ తరగతులు, గైడెన్సు అందచేయనున్నందున ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్ దిశగా పయణించాలని సూచించారు. బిక్షపతి, జుబేర్ అలీ బేగ్, నర్సయ్య, జయప్రకాష్, మొహన్‌బాబు, స్రవంతి, కిషన్, మహేశ్వరీ, అనిత, వెంకటేశ్వర్లు, శ్రావణ్‌కుమార్, శంకర్‌లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకుర్తి అభివృద్ధి చేసిన ఘనత దయాకర్‌దే




**జెడ్పీటీసీ మంగళ పల్లి శ్రీనివాస్**

తొర్రూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త, పాలకుర్తి

నియోజకవ్గంలో 450 కోట్లతో అనేక అభివృద్ధి పనులను చేసిన ఘనత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకే దక్కుతుందని తొర్రూరు జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ద్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించింది ప్రజా తీర్పును గౌరవిస్తున్నం, రాజకీయాలలో గెలుపోటములు సహజం, అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దు, అధైర్యపడొద్దు పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాము, పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారి కష్ట సుఖాలలో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారామలు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, నాయకులు లింగాల వెంకట్, నారాయణ గౌడ్, కర్నే నాగరాజు, బిందు శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల తోరణం..!

**- నూతన ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతోంది! - ఆ ఎమ్మెల్యే మరిచాడు.. ఈ ఎమ్మెల్యే తీర్చుతాడా!?**



**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల సెగ్మెంట్ బరిలో వచ్చిన నూతన ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గంలో మూడు సార్లు విజయం సాధించాడు. నాలుగో దశలో పరకాల ఎమ్మెల్యేగా గెలుపు సాధించిన ఆయకు గత ఎమ్మెల్యే మిగిల్చిన సమస్యల స్వాగతం పలుకుతున్నాయి. ఇక్కడ ప్రధానంగా లోతట్టు ప్రాంతాల వాసుల సమస్య, అలాగే పరకాల బస్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్, బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో సైడు కాల్వలు లేకపోవడం కొన్ని కాలనీలలో రోడ్ల సౌకర్యం లేకపోవడం గమనార్హం. పదేళ్ల కాలం నుంచి మొరపెట్టుకున్న లోతట్టు ప్రాంతవాసుల గోడు వినడాయే ఎమ్మెల్యే! పరకాల పురపాలక సంఘం పరిధిలో సైడు కాల్వలు అద్వానం ఏందీ చెత్త ఆ ఇంటి ముందే. ఇది బిఆర్ఎస్ ఏకగ్రీవ అభ్యర్థుల తీరు. ఏనాడు వార్డు సమస్యలను తెలుసుకోవడానికి కౌన్సిలర్లు రారు. అధికారం మనదే అనే అహంకారం ప్రతి కౌన్సిలర్ వార్డుకు రూ.20లక్షలఉ వచ్చిన ఖర్చు చేసిన దాఖలాలు లేవు.

### సుందరీకరణ ఏదీ?

పరకాల పట్టణానికి సుందీరకరణ పేరుతో పదేళ్లుగా ఊరిస్తూ వస్తున్నారు. పరకాల సుందరీకరణలో భాగంగా పరకాల పురపాలక సంఘం పరిధిలోని అంబేద్కర్ సెంటర్ వెళ్లంపల్లి రహదారిలో మొగుళ్లపల్లి క్రాస్ రోడ్డు వద్ద జంక్షన్‌లతో పాటు పరకాల బస్టేషన్ సెంటర్ వద్ద జెంక్షన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే ఆ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఉన్నందున పరకాల సౌందర్యాన్ని మరిచిపోయాడనే ఆరోపణలు ఎమ్మెల్యేపై ఉన్నాయి.

### వెల్లంపల్లి రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ ఏదీ?

పదేళ్ల కాలంలో వెల్లంపల్లి రహదారిలో షాపింగ్ కాంప్లెక్స్ పూర్తి కాదా? సెకండ్ ఎమ్మెల్యేగా వ్యవహరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పటికి చేయకుండా అడ్డుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆనాటి సంబంధిత అర్హులకు అందించాలని కోరుతున్నారు. అలాగే పరకాల పట్టణంలో రోడ్డు వెడల్పు చేసిన పాత్‌వేలు లేవు. పరకాల నుంచి వెల్లంపల్లి, హైదరాబాద్ రహదారిలో పాత్‌వేలు ఏర్పాటు చేయకపోవడం పట్ల ఎమ్మెల్యేపై జనం ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు.

# చారిత్రాత్మకం.. కాంగ్రెస్ విజయం

**- బిఆర్ఎస్ దిమ్మతిరిగేలా చేసిన ఫలితాలు - విజయంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజం - చరిత్ర సృష్టించిన రేవూరి**



**పరకాల- ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీలో ఫుల్ జోష్ నింపగా బిఆర్ఎస్ క్యాడర్ పూర్తిగా నీర్వీర్యమై పోయేలా చేశాయి. గత పదేళ్లుగా గులాభి పార్టీకి కంచుకోటగా ఉన్న పరకాల నియోజకవర్గంలో తాజాగా వచ్చిన ఫలితాల్లో ఆ పార్టీ శ్రేణులు కోమాలోకి వెళ్లిపోయారు. ఏకదాటిగా పదేళ్ల పాటు ఇక్కడ అధికారంలో ఉండి తమకు ఎదురు లేదన్నట్టుగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉండేవారు ఇప్పటి వరకు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న చల్లా ధర్మారెడ్డి అయితే తాము తప్పా ఈ నియోజకవర్గంలో ఏ పార్టీకి ఓటు అడిగే హక్కే లేదన్నట్లుగా మాట్లాడేవారు. ఇదేబాణిలో బిఆర్ఎస్ శ్రేణులంతా ఉండేవారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి 9వేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం విశేషం. నిన్నా మొన్నటి వరకు తమకు ఎదురు లేదంటూ ఉన్న బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు తమ గ్రామాలకు ఇళ్లకే పరిమితమై పోయారు. కనీసం ఓటమిపై సమీక్షా కూడా నిర్వహించుకోలేని సంకట స్థితిలోకి పార్టీ శ్రేణులు వెళ్లిపోవడంతో పార్టీలో తీవ్ర స్థబ్ధత నెలకొంది. కాంగ్రెస్ పార్టీ ఊహించని విజయకేతనం ఎగురవేశారు.

# ప్రజాతీర్పును గౌరవిస్తున్నాం...

**- రెండుసార్లు అవకాశమిచ్చిన పరకాల ప్రజలకు కృతజ్ఞతలు**

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

ఎన్నికల్లో ఓటుతో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల తరుణంలో నా వెంట ఉండి నా విజయాన్ని ఆకాంక్షిస్తూ కృషి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవకు పదవులతో పనిలేదని, పార్టీ ఆశయాలకు అనుగుణంగా ఎల్లవేళలా ప్రజా సేవలో కొనసాగుతానని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో పరకాల శాసన సభ్యునిగా తనను ప్రజలు ఎంతో ఆధరించారని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం కేసిఆర్ నాయకత్వంలో మంత్రుల సహకారంతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలపారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలు ఎవరు నిరాశ చెందవద్దని అధైర్యపడవద్దని కోరారు. రానున్న రోజుల్లో పరకాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, సీనియర్ నాయకులు సోదా రామకృష్ణ, పావుశెట్టి వెంకటేశ్వర్లు, చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్‌రావు, చందుపట్ల రాజేందర్‌రెడ్డి ఆయా మండలాల ప్రజాప్రతి నిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో జెడ్పీ సిఈఓ విజయలక్ష్మీ పూజలు

**-కార్తీక సోమవారం సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులు**

**-దీప దానాలు చేసిన మహిళలు**



***గణపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త***

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్లలో సోమవారం జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ, గణపురం ఎంపిడిఓ డాక్టర్ లెక్కల అరుంధతితో కలిసి దీపాలను వెలిగించారు. ఈసందర్భంగా అర్చకులు నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా కార్తీకమాసం సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. అనంతరం మహిళలు దీప దానాలు చేయడంతో పాటు నందీశ్వరుడు, తులసి, మేడి, రావి, ఉసిరి, మారేడు, నాగదేవుని పట్టు వద్ద దీపాలను వెలిగించారు. కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేసింది.




# ఆర్టీసి కార్మికుల ఉసురు బీఆర్ఎస్‌కు శాపం



**ప్రభాతవార్త- బాలసముద్రం:**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రాష్ట్రాన్ని సాధిస్తే నియంత అయిన కేసిఆర్ గద్దెనెక్కి ఆర్టీసి కార్మికులపై నియంతృత్వంగా ప్రవర్తించి హక్కుల కోసం 2019లో జరిగిన సమ్మెలో మహిళలని గమనించకుండా లారీలతో చితబాది 36 మంది ఆత్మహత్యలకు కారణమైన కేసిఆర్ అనే నియంతకు ఆర్టీసి కార్మికుల ఉసురు తగిలిందని టీఎస్ ఆర్టీసి కార్మిక బహుజన ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ జీకే.స్వామి ఒక ప్రకటణలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆర్టీసీ కార్మికబహుజన ఫ్రంట్ స్వాగతిస్తుంది. కాంగ్రెస్ మ్యానిఫేస్టోలో పెట్టిన ఆర్టీసి కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తుందనే నమ్మకం ఆర్టీసి కార్మికులకు ఉందని, ఆర్టీసి కార్మికుల వేదనను చూడలేక కేసిఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన చిరు ఉద్యోగులను ఉద్యోగం నుండి తొలగించిన వారిని ఉద్యోగంలోకి తీసుకోవాలని, ఆర్టీసిలో ప్రజాస్వామ్య కార్మిక హక్కులను కల్పించి యూనియన్లను అనుమతించాలని నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వాన్ని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆర్టీసీ కార్మిక బముజన ఫ్రంట్ ఆధ్వర్యంలో కోరారు

# ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా: పెద్ది



***నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త***

సార్వత్రిక ఎన్నికల్లో నర్సంపేట ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఇన్నేండ్లుగా నాతో నడిచిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటణ ద్వారా మాట్లాడుతూ నేను మీ మధ్య పుట్టి పెరిగిన వాడినని, సామాన్య రైతు కుటుంబం నుంచి ఈ స్థాయికి వచ్చానన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొ చ్చాను, గొప్ప గొప్ప కార్యక్రమాలకు నర్సంపేట వేదిక అయింద న్నారు. ప్రజాతీర్పు ఎలా ఉన్నా నిత్యం ప్రజల కోసమే పని చేస్తుంటానన్నారు. కేసిఆర్ నాయకత్వంలో మరింత ధైర్యంగా ముందుకెళతామన్నారు. కార్యకర్తలు అధైర్యపడోద్దు అండగా నేనున్నానన్నారు. ఉద్యమం నుంచి నేటి వరకు నాతో తోడుగా నిలిచిన ఉద్యమ కార్యకర్తలు నాయకులు, అండగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలన్నారు.

# కష్టపడి గెలిపించిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు..

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి**



***భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త***

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో రెండు చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అందుకు కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలలో కార్యకర్తలు రాత్రింభవుళ్లు నిద్రాహరాలు మాని కష్టపడి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించేలా కష్టపడ్డారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కంటికిరెప్పలాగా కాపాడుకుంటామని వారు తెలిపారు. ఈసమావేశంలో అర్బన్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, క్యాతరాజు సాంభమూర్తి, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబలం ముందు బోల్తాపడిన ధనబలం

**- దొంతికి మంత్రి వర్గంలో చోటుకల్పించాలి**

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్**



**చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో దొంతి ప్రజాబలం ముందు పెద్ది ధనబలం బోల్తాపడిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. చెన్నారావుపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన దొంతి మాధవరెడ్డి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేగా దొంతి గెలుపుకు సమకరించిన నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు, యువకులకు, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. సొంత మండలంలో దొంతి సుమారు ఐదు వేల మెజార్టీ వచ్చిందన్నారు. గతంలో స్వాతంత్ర్య అభ్యర్థిగా గెలిచినప్పటికి తిరిగి కాంగ్రెస్ పార్టీలోనే చేరాడన్నారు. ఇలాంటి దొంతి కాంగ్రెష్ పార్టీ కార్యకర్తలను వెన్నంటే ఉంటాడన్నారు. పార్టీ కోసం పనిచేసే దొంతికి రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలన్నారు. కాగా అసెంబ్లీ ఎన్నికల గెలుపు స్పూర్తితో మండలంలో పార్టీని మరింత భలోపేతం చేస్తామన్నారు. వచ్చే ఎలాంటి ఎన్నికలైనా తాము ధైర్యంగా ఎదుర్కొని గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, నాయకులు ఆవుల రాములు, అమిరోద్దిన్, పోలెపెల్లి బిక్షపతి, కుండె కుమారస్వామి, తొగరు చెన్నారెడ్డి, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విజయం మాదే

**- పెద్దారపు రమేష్**



**నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

ఓట్లు సీట్లు అధికారం మా లక్ష్యం కాదని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఆ దిశలోనే పాలక పక్షాలు దోపిడి విధానాలపై ప్రలోభాలపై విస్తృత ప్రచారం నిర్వహించి, నైతికంగా విజయం సాధించామని ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. సోమవారం నర్సంపేట కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ కోసం ఉన్న రాజకీయాలను వ్యాపారంగా మార్చి కామన్ మాన్ పోటీ చేయాలంటే భయపడే స్థితికి నెట్టి నైతిక విలువలను మంటకలిపి ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నోట్లు మద్యం ఇతర ప్రలోభాలు ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయని ఈ క్రమంలో నీతి నిజాయితీ విలువలు సిద్దా ంతాలు ప్రజా సమస్యలు మరుగున పడిపోతు న్నాయని దీంతో పేద మహిళలకు ప్రజలకు మరిన్ని కష్టాలు తెచ్చి పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరాటాలు ఎర్రజెండా మాత్రమే పరిష్కారం చూపగలదని అందుకోసమే తమ ఆరాటం అని కొత్తగా ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని ఆ దిశలో ఇతర వామపక్ష కమ్యూనిస్టు పార్టీలను ప్రజా సంఘాలను ఐక్యం చేసి ముందుకు సాగుతున్నారన్నారు. నర్సంపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన దొంతి మాధవరెడ్డికి శుభాకాంక్షలు అలాగే తమకు ఓట్లు వేసి ఆదరించిన ప్రజలకు ప్రచారానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## దొంతి గెలుపుపై సంబరాలు

**నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

దొంతి మాధవరెడ్డి గెలుపుకు కృషి చేసిన నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావుకి స్వీట్స్ తినిపిస్తున్న పెద్దలు, డాక్టర్ మోహన్‌రావు, పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్, గొర్రె నవీన్, మైనార్టీ సెల్ కన్వీనర్ డిష్‌బాబ, డివిజన్ అధ్యక్షులు పొన్నం నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి ఈదుల శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాడెం నగేష్, మాజీ ఎంపిటిసి ముత్తినేని వెంకన్న, కంచు రవి, స్వామి, కంచర్ల వెంకన్న, నాయకులు జినుకల రాజు, తదితరులు మలాపురం నాయకులు, నర్సంపేట నాయకులు పాల్గొన్నారు.

**మాషా అల్లాహ్ కమిటీ ఆధ్వర్యంలో..**

దొంతి మాధవరెడ్డి నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా మాషా అల్లాహ్ నర్సంపేట పట్టణ మైనార్టీ కమిటీ అధ్యక్షులు ఎస్‌కే.ఖాసీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంఓలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్, క్లస్టర్ ఇన్చార్జ్ వేముల సాంబయ్యగౌడ్, ఎస్డీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ బేగ్ తదితరులు ఉన్నారు.



## మానవ బాలల అక్రమ రవాణాను నిర్మూలించాలి



**నెక్కొండ, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

మానవ, బాలల అక్రమ రవాణా, బాల్యవివాహాల నిర్మూలించాలని ఎఫ్ఎంఎం సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నవత ఆటో యూనియన్ ఆటో అడ్డాల, అంగన్వాడీ సెంటర్‌లో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో మానవ, బాలల, అక్రమ రవాణా, బాల్యవివాహాల నిర్మూలనపైన కరపత్రాలు, వాల్ పోస్టర్స్ ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రయాణికులను ఆటోలలో వారి వారి గ్యమస్థానాలకు చేర్చే క్రమంలో ఆడపిల్లలు, మహిళలు ఎవరైనా అక్రమ రవాణాకు గురయ్యే అవకాశం ఉంటే పోలీస్ 100, చైల్డ్‌హెల్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమచారం అందించి సహాయం తీసుకొని వారి రక్షణ కొరకు ఆటో డ్రైవర్స్ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మోడెం సురేష్, ఆటో డ్రైవర్స్, అంగన్వాడీ టీచర్ రాపాక మంజుల, ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




## అవినీతి పాలనకు అంతమొందించిన ప్రజలు

**- డాక్టర్ గుండాల మదన్‌కుమార్**



**నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

పది సంవత్సరాల నుండి తెలంగాణలో అస్తవ్యస్తమైన పరిపాలన చేసిన కేసిఆర్‌ను గద్దెదించిన తెలంగాణ ప్రజలకు నర్సంపేట బహుజన బందువులకు డాక్టర్ గుండాల మదన్‌దకుమార్(బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి) కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు గనుక కేసిఆర్‌ను గద్దెదించకపోతే తెలంగాణ రాష్ట్రం ఎంతో నష్టపోయేదని, ఇంకా లక్షల కోట్ల అప్పు భారం పెరిగేదని దాన్ని నివారించడానికి నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులు, విద్యార్థులు, బహుజన సంఘాల కుల సంఘాలు అందరు కలిసి కేసిఆర్‌ను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించినందుకు ప్రజలకు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పరిపాలనలో ప్రజల నుంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బుర్రి సాగర్, గజ్జి దయాకర్, మాసాని రమేష్, జిల్లా జనరల్ సెక్రటరీ ప్రసంగి, స్వప్న, చందు, రవీందర్, జాన్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు



**చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం సోషల్‌మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ నరంపేటలో దొంతి 56 సంవత్సరాల చరిత్రను తిరగరాశాడన్నారు. అమరవీరుల త్యాగాలతో గద్దెనెక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఓటమి చెంప పెట్టు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వికలాంగులకు తగిన గుర్తింపు చేయూత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాంబయ్య, ఆకారపు శ్రీను, ఆకులపెల్లి ఉప్పలయ్య, సులేమాన్, ఓర్సు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి

**- మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్**

**చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ కులస్తుడైన వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరిముదిరాజ్ బిఆర్ఎస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డిపై గెలుపొందారన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. ఇందులో ఏకైకా ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీహరిముదిరాజ్‌కు మంత్రిగా అవకాశం ఇస్తే సముచిత న్యాయం లభిస్తుందన్నారు.

# పల్లా బండారం బట్టబయలు చేస్తా..!

**- నైతిక విజయం నాదే..!!**
**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలివిగల్ల మోసగాడని, అతని బండారం బట్టబయలు చేస్తానని జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ నేను గెలిస్తే తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి నీళ్ల మళ్లించకపోవడం కుదరదని నన్ను ఓడించడానికి కేసీఆర్, హరీష్‌రావు అడ్డదారుల్లో తొక్కారని ఆరోపించారు. నిన్న మీకు ఓట్లు వేసిన ప్రజలు ఎందుకు వేశామా అని బాధపడుతున్నారని విమర్శించారు. చేర్యాలలో కాంగ్రెస్‌పార్టీ నాయకులకు సంబంధించి 2వేల ఓట్ల వరకు తొలగించారని, అదేవిధంగా జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాలేజీ విద్యార్థులకు సంబంధించిన తల్లిదండ్రులు, కొన్ని కాలేజీల యాజమానులతో మీకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇప్పిస్తానని వారి కాలేజీలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు 7వేల నుంచి 8వేల మంది ఓట్లు నమోదు చేసి దొంగ ఓట్లతో గెలుపొందినా కూడా నైతిక విజయం నాదేనని అన్నారు. మోసంతో గెలిచిన గెలుపు గెలుపే కాదని, ప్రజలకు డబ్బులతో దొంగ హామీలతో మోసంచేసి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. దొంగ ఓట్ల మీద ఈసీకి ఫిర్యాదు చేసి తగు విచారణకు ఆదేశించాలని కోరుతానని తెలిపారు. జనగామ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రయత్నం చేస్తానని, నన్ను ఆదరించి నాకు ఓట్లు వేసిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకవచ్చినా రేవంత్‌రెడ్డికి, బట్టివిక్రమార్క లకు అభినందనలు తెలియచేశారు. జనగామ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రజల అందరికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను దగ్గరుండి అందేలా చూస్తానని తెలిపారు. సమావేశంలో పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్వర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మండల అధ్యక్షులుచిర్ర సత్యనారాయణరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, గోదల వంశీధర్‌రెడ్డి, కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావు, లింగాల నర్సిరెడ్డి, వడ్లకొండ పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీను, సిద్దిరాములు, ఎండి. అన్వర్, గంగరబోయిన మల్లేశ్, వంగాల కల్యాణి, బాలరాజు, దూడల సిద్దయ్య, భాస్కర్‌రెడ్డి, మోటె శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, బడికె కృష్ణస్వామి, కట్టకృష్ణ, ఆకుల లక్ష్మయ్య, సురేందర్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీరాం శ్రీనివాస్, సిద్దులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటాం



**దేవరుప్పుల, డిసెంబరు 4 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నలభై ఏళ్ల చరిత్రలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినందుకు కృతజ్ఞతలు తెలిపి తెలంగాణ రాష్ట్ర తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి అమరుడైన రోజునే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి స్వాతంత్రం వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రతీ గడపకు అందచేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల అరాచకాలు, అక్రమాలు, ఇసుకదందాలు ఇక సాగవని, బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలు అందేలా లబ్ధిదారులకు ఎంపికచేసి యశస్వినిరెడ్డి ఆధ్వర్యంలో అందేలా చేస్తామని తెలిపారు. మండలంలో ఎవరైతే ఇల్లులేని నిరుపేదలు ఉంటారో వారికి ఖచ్చితంగా ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. సమావేశంలో ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్‌నాయక్, బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, పెద్దమడూరు గ్రామపార్టీ అధ్యక్షుడు రుద్రోజు పురుషోత్తం, ధర్మగడ్డతండా అధ్యక్షుడు యాదగిరి, సీనియర్‌నాయకులు మాసంపల్లి మహేందర్, ధరావత్ శ్రీను, రెడ్డిరాజుల రమేష్, సుడిగాలి నరేష్, పెద్దిశ్రీను, ప్రకాష్, ఉమేష్; నిఖిల్, అంజయ్య, అబ్బయ్య, భాస్కర్, రాజేందర్, వీరానాయక్, పవన్‌కుమార్, అనిల్, ఉపేందర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ప్రజలపక్షాన నిలబడి పోరాటం చేస్తుంది

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
బీఆర్ఎస్ పార్టీ ప్రజలపక్షాన నిలబడి పోరాటం చేస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ముఠా తగాదాలు వదిలి కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాలను కలుపుకుని ప్రజా సంక్షేమంపై దృష్టిపెడుతానని, అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు ప్రభుత్వ రాబడికి ఎక్కడా పొంతన కుదరడం లేదని, కేసీఆర్ నేతృత్వంలో అనేకరంగాల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఉద్భవించిన పార్టీ అని, తెలంగాణ ప్రజల హక్కులకు భంగం వాటిల్లితే బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల డీఎన్ఏ లోనే పోరాటం ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐకమత్యంగా ఉండి ప్రజలకు సుపరిపాలన అందించాలని సూచించారు. మెజార్టీ సాధించి అధికారంలోకి వస్తున్న కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడవద్దు.. అండగా ఉంటాం



**జఫర్‌గడ్, డిసెంబరు 4 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ ఓడిపోయినంత మాత్రన పారీన కార్యకర్తలు అధైర్యపడవద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు రాష్ట్రంలో ప్రజలకు అందేలా చూస్తామన్నారు. పార్టీ కార్యకర్తలు అధైర్యపడవద్దన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటువేసిన ప్రజలకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ భిక్షపతి, మాజీ ఎంపీపీ కట్ట మనోజ్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య పాల్గొన్నారు.

# నిశ్చితార్థానికి హాజరైన కలాం ఫౌండేషన్

**కాబోయే వధూవరులను ఆశీర్వాదించిన వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ కలాం ఫౌండేషన్ ఆర్గనైజర్ పెండ్యాల సలేంద్రం**



**వెంకటాపూర్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాకు చెందిన ఎలాక్ట్రానిక్ మీడియా సీనియర్ జర్నలిస్టు పోలోజు రామ్మూర్తి ద్వితీయ కుమార్తె సౌమ్య నిశ్చితార్థం హైదరాబాద్‌కు చెందిన కొండపర్తి ప్రదీప్‌తో సోమవారం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో తన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి సతీమణి పోలోజు సుగుణ, ప్రథమ కుమార్తె పోలోజు రమ్య, అల్లుడు గుగ్గిళ్ల భార్గవ్, కుమారుడు పోలోజు నవీన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ь

# తుడుం దెబ్బ ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 04, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని కొమరం భీం భవన్‌లో తుడుం దెబ్బ ములుగు జిల్లా నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక రాష్ట్ర బాధ్యులు, జిల్లా అడ్వైజర్, కమిటీ సభ్యులు నల్లబోయిన లక్ష్మణ్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. తుడుం దెబ్బ ములుగు జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా షాపెల్లి గ్రామానికి చెందిన కోరగట్ల లక్ష్మణరావును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కుంజా నారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎట్టి ప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి పోడెం శోభన్, జిల్లా ఉపాధ్యక్షులుగా చెర్ప లక్ష్మణరావు, పొదెం నాగేశ్వరరావు, గౌరబోయిన మోహన్‌రావు, జిల్లా సహాయ కార్యదర్శులుగా పాయం కోటేశ్వరరావు, జడ్జిరి సుధాకర్, చందా మల్లయ్య, కోశాధికారిగా యాలం మురళీ, ప్రచార కార్యదర్శిగా వంక నరేష్, అన్నబోయిన సమ్మయ్య, జిల్లా సాంస్కృతిక కార్యదర్శిగా కురుసం వెంకన్నలను నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది.

# శివాలయంలో ప్రతేక పూజలు పూజలు చేసిన ఎస్ఐ దంపతులు

**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 04, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసము, మూడవ సోమవారం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ కృష్ణ ప్రసాద్ సతీసమేతంగా స్వామి వారిని దర్శించుకొని స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజ్ కుమార్ ఎస్ఐ దంపతులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# ఎన్నికల్లో పనిచేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కలెక్టర్ శశాంక

<u>మహబూబాబాద్,డిసెంబర్4,ప్రభాతవార్త</u>

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2023అక్టోబర్ 9న ప్రకటించినప్పటి నుండి మహబూ బాబాద్ జిల్లాలో డోర్నకల్, మహబూ బాబాద్ నియోజకవర్గాల్లో నవంబర్ 3న నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి నవంబర్ 30న పోలింగ్ నిర్వహణ, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహణ వరకు జిల్లాలోని రెండు నియోజక వర్గాలలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు నిర్విరామంగా కృషిచేసి విజయ వంతం కావడానికి దోహదపడిన అధికారులైన రెవెన్యూ డివిజినల్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులైన తహశీల్దార్లకు, రెవెన్యూ సిబ్బందికి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్, పోలీస్ సిబ్బందికి, నోడల్ ఆఫీసర్‌లకు, మండలస్థాయి వివిధ శాఖల అధికా రులకు, కౌంటింగ్ అసిస్టెంట్‌లకు, బూత లెవల్ సూపర్‌వైజర్లకు, బూత్‌లెవల్ అధి కారు లకు, పంచాయతీ సెక్రటరీలకు, ఎస్‌వి ఈఈపి నిర్వ హణకు కృషిచేసిన అధికారులకు, ఎంసిసికై పనిచేసిన ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, విఎస్‌టి బృందా లకు, ఎక్స్‌పెండేచర్ ఎఈవోలకు, ఎటిఎస్ బృందా లకు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బందికి, ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులకు, ఇంజనీరింగ్, విద్యుత్తు, వైద్య, ఇతర శాఖల సిబ్బందికి, మీడియా సిబ్బం దికి, పోలింగ్‌కు పెద్దఎత్తున తరలివచ్చి ఓటుహక్కు వినియోగించుకున్న ప్రజలకు, సహ కరించిన రాజకీయ పక్షాలకు ప్రతి ఒక్కరికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# కార్యకర్తలు అధైర్యపడొద్దు



**మొదటి పేజి తరువాయి :**

బిఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం తరుపున బరిలో నిలిచిన రెడ్యా నాయక్ ఓటమి పాలై య్యాడని ఎవరు అధైర్యపడొద్దని మహబూ బాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోతు కవిత పార్టీ శ్రేణులకు భరోసా నిచ్చారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అతిధిగృహంలో ఆమె మాట్లాడుతూ ఎన్ని కల్లో గెలుపు ఓట ములు సహజమేనని ప్రజల తీర్పును మేము శిరసా వహిస్తా మన్నారు. డోర్నకల్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా గెలిచిన జాటోతు రామచంద్రు నాయక్‌కు డోర్నకల్ నియోజక వర్గ అభివృద్ధిలో పూర్తి స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. ప్రతి కార్య కర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటా మన్నారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి, ఎ1 కాంట్రాక్టర్ రామడుగు అచ్యుత రావు, మాజీ ఎంపిపి వెంకన్న, వైస్‌చైర్మన్ ముది రెడ్డి బుచ్చిరెడ్డి, మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో పెద్దిపై వ్యతిరేకత లేదు

**- కేసిఆర్ ప్రభుత్వంపై వ్యతిరేకతే...**
**- వ్యక్తిగతంగా పెద్దిపై వ్యతిరేకత లేదు..**
**- వివిధ పార్టీల నాయకుల మాట..**

<u>నల్లబెల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త</u>

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై నియోజకవర్గం ప్రజలు వ్యతిరేకంగా లేమని చెప్పకనే చెబు తున్నారు. పెద్ది ఓటమికి కారణం కేసిఆర్ ప్రభుత్వంపై వ్యతిరేకత తప్ప వ్యక్తిగతంగా ఎలాంటి వ్యతిరేకతలేదని బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయ కులు కార్యకర్తలు, కమ్యూనిస్టు పార్టీల నాయ కులు, నియోజకవర్గ ప్రజలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో నర్సంపేట ఎమ్మెల్యేగా ఉన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎప్పటికి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం వైపు ఆలోచన చేయడం సంక్షేమ పథకాలు రైతులకు సబ్సిడీ యంత్రాలు, రైతుబీమా వివిధ రకాల పెన్షన్లు అనారోగ్యంతో బాద పడుతున్న వ్యక్తులపై ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులు తెప్పించడం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా రకాల పతకాలను రాజకీయాలకు తావు లేకుండా ఏ పార్టీ వారైనా సరే అంద జేశారని వివిధ పార్టీల నాయ కులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పనులపై ఏ రాజకీయ నాయ కుడికి లేని విధంగా పరిజ్ఞానం ఆ పనులు ఎలా మనం ఉపయోగించు కోవాలి మన నియోజకవర్గానికి తీసుకు రావాలనే తపన లాంటి మరెన్నో రాజకీయ చతురత గల నాయకుడిగా ఉమ్మడి జిల్లాలోని మాజీ ఎమ్మెల్యే పెద్దికి పెట్టింది పేరు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఒక ప్రాంతీయ రాష్ట్ర ఏర్పాటు కోసం వరంగల్ పట్టణం లోని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉండి ఇప్పటి వరకు ఎవరు నిర్వహించని అంత పెద్ద సభను నిర్వహించి జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో పేరు తేవడంతో పాటు గిన్నిస్ బుక్ ఆఫ్ వార్డులో తన స్థానం సంపాదించు కున్నాడు. కేసిఆర్ ప్రభు త్వంలో మంత్రులుగా ఉన్న నియోజకవర్గంలోని సంక్షేమ పథకాలు వివిధ రకాల పథకాలు వివిధ రకాల



పథకాలు అనతి కాలంలోనే నర్సంపేట నియోజక వర్గానికి తీసుకు వచ్చిన ఘనత పెద్దికే దక్కుతుంది. కరోనా కష్ట కాలంలో భారతదేశ మొత్తంలోని ఏ రాష్ట్రంలో కూడా పెద్దిలో ఆలోచించి నూతన ఒరవడితో క్యాంపు ఆలోచన చేసి తన క్యాంపు కార్యాల యం ఎదురుగా ఉన్న ప్రభుత్వ కళాశాలను ఐసోలేషన్ సెంటర్‌గా మార్చి కరోనా బాధితులకు రెండు పూటలా భోజనం ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక వైద్యం ఖరీదైన మందుల పంపిణి అందించి చరిత్రకు నిలువు టద్దంగా నిలిచాడని బిఆర్ఎస్ పార్టీ నాయకులే కాక వివిధ పార్టీల నాయకులు కార్య కర్తలు, రాజకీయాల కతీతంగా పేర్కొన్నారు. మరికొంత మంది రాజకీయ విశ్లేషకులు మేధావులు సైతం ఇదే మాట పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌పై వ్యతిరేక లాంటి పరిణామాలే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఓటమికి కారణమని ఆయన ఉమ్మడి జిల్లా ప్రజలు, వివిద పార్టీల నాయకులు విశ్లేషకులు మేధావులు, విద్యావంతులు పేర్కొన్నారు.

# ఎన్నికల సామాగ్రికి భద్రత ఏర్పాట్లు

**మొదటి పేజి తరువాయి :**

కల్పించినట్టు వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా పరిధిలో గల వరంగల్ (తూర్పు), నర్సంపేట, వర్ధన్నపేట నియోజక వర్గాలకు చెందిన ఈవిఎంలు, వివి ప్యాట్‌లతో పాటు ఎన్నికల సంబంధిత పేపరులు (సామాగ్రి) కౌటింగ్ ముగిసిన అనంతరం రిటర్నింగ్ అధికారుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించి, ఎనుమాముల మార్కెట్‌లో గల జిల్లా వేర్ హౌజ్ గోడౌన్ నంబర్ 17లో భద్రత పరిచి, సీల్‌వేసి భద్రత కల్పించడం జరిగిందని, ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల మెటీరియల్‌ను 45 రోజుల పాటు ఎన్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు పటిష్ట భద్రతలో, నిత్యం పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓలు ఆశ్విని తానాజీ వాకడే, షేక్ రిజ్వాన్ బాషా, కృష్ణవేణి, ఏఆర్ఓలు నాగేశ్వరరావు, విశ్వ ప్రసాద్, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.




## ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంట్‌రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్

<u>ప్రభాతవార్త- సుబేదారి:</u>



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఓట్ల లెక్కింపు అనంతరం ఈవీఎంలను భద్రప్చిన స్ట్రాంట్ రూమ్‌లను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సోమవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంట్ రూమ్‌లలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో పాటు వివిప్యాట్లు, పోస్టల్ బ్యాలెట్, మాక్‌పోల్ సర్టిఫికేట్, పివోడైరి, టెండర్డ్ బ్యాలెట్ పేపర్, నామినేషన్స్ పేవర్స్, స్క్రూటిని పేపర్స్, పోల్డ్ వివిప్యాట్ స్లిప్స్, తదితర ఎన్నికల సామాగ్రిని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చగా పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్, రమేష్లను కలెక్టర్ సీల్, భద్రతా గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన ప్రతీది భద్రంగా భద్రపరిచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్లు విజయ్‌కుమార్, బావ్‌సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పెంపు

<u>భూపాలపల్లి, డిసెంబర్04, ప్రభాతవార్త</u>

తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువును డిసెంబర్ 10 వరకు పెంచటం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 2023=24 విద్యా సంవత్సరంకు గాను పదో తరగతి, ఇంటర్ కోర్సులలో ప్రవేశాలు పొందటానికి జిల్లాలో అర్హత కలిగిన వారి నుండి ధరఖాస్తులను కోరటం జరిగిందని, పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఈనెల 10న నేషనల్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్ష

<u>భూపాలపల్లి, డిసెంబర్04, ప్రభాతవార్త</u>



2023=24 విద్యా సంవత్సరంకు గాను నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష ఈనెల 10న నిర్వహించటం జరుగుతుందని జిల్లా విద్యా శాఖాధికారి ఎన్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12.30 వరకు జిల్లా పరిషత్ పాఠశాల కాటారం, భూపాలపల్లి పరీక్షా కేంద్రాలను కేటాయించటం జరిగిందని వెల్లడించారు. కాటారం పరీక్ష కేంద్రంలో కాటారం, మహాదేవ్‌పూర్, మల్హర్, మహాముత్తారం, పలిమెల మండలాలకు చెందిన 148 మంది, భూపాలపల్లి పరీక్షా కేంద్రంలో భూపాలపల్లి, గణపురం, రేగొండ, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్లకు చెందిన 233 మంది విద్యా ర్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఇందు కోసం హాల్ టికెట్‌లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్షా కేంద్రాల నిర్వ హణకు చీఫ్ సూపరెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌లను నియమించినట్లు, అదే విధంగా సంబందిత ప్రధానోపాద్యాయులు తమ పాఠశాలలొ హాజరు కాబోతున్న విద్యార్ధులు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు..

## కొత్తవాడైనా.. సత్తా చాటాడు..!

<u>పరకాల- ప్రభాతవార్త:</u>

రాజకీయ దురంటుడు ఓంకార్‌ను ఓడించిన ఖ్యాతి గాంచిన రేవూరి ప్రకాష్‌రెడ్డి నాలుగోసారి పరకాలలో ఎమ్మెల్యేగా గెలుపొందడం వలన హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. పరకాల సెగ్మెంట్‌కు కొత్తవాడైన జనం నీరాజనాలను అందుకున్నారు. కేసిఆర్ పాలనలో ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుకుండా పోయాయి. కేవలం ఆ పథకాలతో పార్టీ అనుయాయులకే పట్టం కట్టారని ఈర్ష కూడా ఆ పార్టీకి శరాఘవతంగా మారింది. దీంతో విరక్తి చెందిన జనం కేసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడారు. ఇక్కడ కౌన్సిలర్‌లను ఏకగ్రీవం చేసి ముందస్తుగా తప్పిదం చేసిన ఎమ్మెల్యేను జనం ఈసరించుకున్నారు. అన్ని పదవులను తమ ఆధీనంలో ఏకగ్రీవం చేయడం ప్రజల ఓటు హక్కును కాలరాయడం కాదా అని జనం ఆగ్రహించి వ్యతిరేకించారు. ఏనాటికి ఏకగ్రీవ పదవి ఉండకూడదు అన్న ఒక నిశ్చయంతో ఓటర్లు తగిన సమాధానం చెప్పారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.